కథ

# యువరానర్

- డి. రామచంద్రరాజు

కోర్టు బయట లాయర్లు క్లయింట్ల సందడి.

ఈరోజు జడ్జిమెంట్ తప్పక వస్తుంది లెండి లాయర్ కిషన్ ధీమాగా చెప్పి నల్లకోటు సర్దుకున్నాడు చెట్టుక్రింద ఆ మాటలకు రాజేష్ ఏడవ లేక నవ్వాడు. కేసు ఫైల్‌చేసిన రోజుకూడా, ఈరోజే లంచ్ మోషన్‌లో ఖచ్చితంగా స్టే ఆర్డర్స్ ఇప్పిస్తాను అన్నాడు. తిరిగి మూడు వారాల తర్వాత కూడా అదేమాట అనే సరికి రాజేష్‌కు ఒళ్లుమండి తిట్టాలనిపించినా ఈ లాయర్‌కు కోపం



వచ్చి ఎక్కడ అయ్యేపని చెడగొడతాడో అని బలవంతంగా నవ్వాడు.

క్లయింట్లలో ఆశను ఎగదోసి లైన్ లో పెట్టకపోతే లాయర్లకు లైవ్లీహుడ్ కష్టంగదాత వాళ్ల మనోభావాలు గమనించే న్యాయమూర్తులు కూడా కేసులను సాగదీస్తూ వుంటారు. ఎంతైనా నేటి న్యాయమూర్తులు ఒకనాటి లాయర్లే గదా! కొండొకచో మహానుభవులున్నా ఎన్నో అడ్డంకులు అడ్డమైన రూల్స్.

0000

ఒక రోజు సాయంత్రం ఆఫీసులో పనిచేసుకుంటుంటే డైరెక్టరేట్ నుండి పరిచయమున్న అధికారి దేవానంద్ ఫోన్ చేశాడు.


రాజేష్! ఆర్డర్స్ అందినాయా? అన్నాడు దేవానంద్ నవ్వుతూ. రాజేష్ క్షణకాలం నివ్వెరపోయాడు. ఆ ప్రక్కనుండి ఒకటే నవ్వు. అవసరమైతే తప్ప దేవానంద్ పెద్దగా నవ్వడు.

సార్! ఏ ఆర్డర్స్ సార్! ప్లీజ్ తెలియదు చెప్పండి అన్నాడు రాజేష్ కొంచెం ఆశ్చర్యపోతూ.

ఏంటండీ! మీ జిల్లా ఆఫీస్‌కు ఐదుగంటలకే ఫ్యాక్స్ ఇచ్చాము. ఇంకా మీకు తెలియదా? అన్నాడు తిరిగి.

తెలియదు సార్! ప్లీజ్ చెప్పండి టెన్షన్ పెట్టకుండా?

శుభవార్త అప్పుడే చెప్పాల. చెడువార్త ఆలస్యంగా చెప్పాల. మెంటల్‌గా ప్రిపేర్ కాండి. మీకు వరంగల్ బదిలీ .



అదేంది సార్! నేను కడపకు వచ్చి సంవత్సరం కాలేదు. కంప్లెయింట్స్ లేవు. నేను అప్లికేషన్ పెట్టలేదు.

అడిగాడు రాజేష్. అవతల దేవానంద్ మౌనంగా వింటున్నాడు.

సార్! నిజమే చెపుతున్నారా?

సరే! సరే! జిల్లా ఆఫీసుకు ఫోన్‌చేసి నుక్కోండి. నిజమేమిటో మీకే తెలుస్తుంది. తర్వాత మళ్లీ ఫోన్‌చేస్తా అని ఫోన్ పెట్టేశాడు దేవానంద్.

రాజేష్‌కు ఏమీ అర్థంగాక బిక్కచచ్చిపోయాడు. ఏమి జరిగి వుండొచ్చు అని ఆలోచించసాగాడు. ఎవరైనా ఇక్కడికి రావాలని నన్ను బలవంతంగా బదిలీచేశారా? డైరెక్టర్ తనకు తెలిసి ఏ ప్రలోభాలకు లొంగడు. నిజాయితీ ఆయన ఇంటిపేరు. కానీ ఇదేంది?

ఇది నిజమై వుండదు. మరి దేవానంద్ అబద్ధంచెప్పే రకం గాదు . ఆలోచిస్తూనే జిల్లా ఆఫీస్‌కు ఫోన్ చేశాడు.

అసలు ఫాక్స్ రానేలేదు అన్నాడు సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య.

నిజం చెప్పండి. అసలు ఫ్యాక్స్ మిషన్ ఆన్ చేశారా?

ఆన్‌లోనే వుందిసార్! ఇది నిజం అన్నాడు వెంకటయ్య చాలా నమ్మకంగా.

జిల్లా ఆఫీసర్ ఆఫీస్‌లో వున్నారా? అడిగాడు రాజేష్.

ఉన్నారు. ఎవరో విజిటర్స్‌తో మాట్లాడుతున్నారు . ఏ విధమైన భావం బయట పడకుండా చెప్పాడు వెంకటయ్య. ఆయన అంతరంగాన్ని చదవడం ఎవరికీ సాధ్యం కాదు.

చూస్తూవున్న ఫైల్ కట్టేసి ఆలోచనలో పడ్డాడు రాజేష్. ఎన్నో ఏండ్లు స్వంతజిల్లాకు దూరంగా పనిచేసి ఈ మధ్యనే ఏరికోరి కూతుళ్లకు పెళ్లిళ్లు చేసుకోవాలని ఆశపడి బదిలీ చేయించుకుని వస్తే తిరిగి ఎక్కడికో బదిలీ. మళ్లీ తట్టా బుట్టా ఎత్తుకుని వేరేవూరికి పోయి ఇల్లు వెతుక్కుని సంసారం పెట్టాలంటే బోలెడన్ని ఇబ్బందులు. అనవసరమైన ఖర్చు, పిల్లల చదువులకు అంతరాయాలు! ఇవన్నీ మనసులో మెదిలి, బదిలీ నిజమే అయితే క్యాన్సిల్ చేయించుకోవాల? వీలుగాక పోతే కోర్టుకు అయినా సరే వెళ్లి నిలుపుదల చేయించుకోవాలని నిర్ణయానికి వచ్చి ఇంటికి బయలుదేరాడు.

రాత్రి తొమ్మిది గంటలకు కంప్యూటర్ ఆపరేటర్ విశ్వనాథ్ ఫోన్ చేశాడు సార్! మీకు బదిలీ ఆర్డర్స్ వచ్చింది నిజమే. మీకు చెప్పకుండా ఉదయాన్నే వెంటనే రిలీవ్ చెయ్యమని జిల్లా అధికారికి డైరెక్టర్ ఫోన్ చేసి చెప్పాడంట.

0000

రాజేష్ డైరెక్టర్‌ను కలిశాడు.

సార్! నన్ను అన్యాయంగా బదిలీ చేశారు. దయచేసి ఉత్తర్వులు రద్దుచెయ్యండి అన్నాడు దీనాతిదీనంగా.

ఉద్యోగికి బదిలీ మామూలే బాబూ! నిన్ను సస్పెండ్ చేయలేదుగదా అన్యాయమనేదానికి? అన్నాడు డైరెక్టర్ తాపీగా.

తనుపోయి చెప్పరుంటే వెంటనే బదిలీ రద్దుచేస్తాడని ఆశ పడిన రాజేష్ ఖంగుతున్నాడు.

నేనేమి తప్పుచెయ్యలేదు. పిరియడ్ కాలేదు.

తప్పుచేస్తేనే బదిలీ చెయ్యాలా? నీ తప్పులేమిటో చెప్పి గానీ చెయ్యకూడదా?

సార్! రాజేష్ మాట్లాడలేక నిలబడిపోయాడు. మామూలుగా తన పనితాను చేసుకుపోతూ, పై అధికారుల ఉత్తర్వులను పాటిస్తూ పోతుంటే ఏ ఒడిదుడుకుల్లేకుండా కాలం సాగిపోతుందనుకునే రాజేష్‌కు కారణం లేకుండా బదిలీ చేస్తారనేది నమ్మలేని విషయం.

నిన్ను బదిలీ చెయ్యాలని డైరెక్టర్‌గా నేను నిర్ణయం తీసుకున్నాను. అంతే. ఇక నువ్వు వెళ్లవచ్చు అన్నాడు డైరెక్టర్.

రాజేష్‌కు ఆయన వాలకం మింగుడుపడక కోపంతో వూగిపోతూ బయటికి వచ్చి తెలిసిన వాళ్లతో విచారించాడు. డైరెక్టర్ అహంభావి. తను చేసిందే చట్టం. ఒకసారి ఆర్డర్స్ వేస్తే తిరిగి వెనక్కు తీసుకోకూడదనే మొండి. పితూరీలు బాగా వింటాడు. ఒక ఎమ్.ఎల్.ఏ. బంధువులు వచ్చి రాజేష్ మీద లేనిపోనివి చెబితే బాగా విన్నాడు. కోపంతో వూగిపోయి విడికథ చూస్తా అంటూ బదిలీ చేశాడు. ఆయన వినడని తెలిసి బదిలీ నిలుపుదల చేయించుకోవాలని రాజేష్ కోర్టు మెట్లెక్కాడు.

0000

నీ కనుమానమక్కర్లేదు. లంచ్ మోషన్‌లో అప్పీల్ చేసి వెంటనే స్టేఆర్డర్స్ ఇప్పిస్తా అన్నాడు లాయర్ కిషన్ మొదటి రోజు.

ఇది చాలా అన్యాయం గదా సార్‌త కంప్లెయింట్లు లేవు. పిరియడ్ కాలేదు. కనీసం కౌన్సిలింగ్ జరపలేదు. ఒక్క మెమొకూడా ఇవ్వలేదు . రాజేష్ మాటలను మరోసారి ఓపిగ్గా విన్న లాయర్ నవ్వుకున్నాడు. తన దగ్గరకు వచ్చే ప్రతి క్లయింట్ అట్లే అంటాడు.

అరే! ఇదెంత అన్యాయం? కోర్టు చూస్తూ వూరుకోదు. కనీసం మినిమమ్ ఫార్మాలిటీస్ ఫాలోకాకుండా ఎట్లా చేస్తాడండి ఆ డైరెక్టర్. పిచ్చోడికి మల్లే బదిలీలు చేస్తే ఎట్లా. రేపు కోర్టులో మొట్టికాయ లేయిస్తా చూడు అని ఎంత భారీగా మాటలు చెప్పాడో అంత బరువుగా ఫీజు లాగాడు లాయర్.

మైలార్డ్ నా క్లయింట్ బదిలీ అన్యాయం, అక్రమం, అగైనెస్ట్ టు ది ట్రాన్స్‌ఫర్ జి.ఓ. వెంటనే దీనిని నిలుపుదల చేయాల్సిన అత్యవసరముంది. కావున లంచ్‌మోషన్‌లో... పూర్తిగాకముందే అందుకున్నాడు జడ్జి. నో. నో. అదంత సీరియస్‌గాదు నో .

లాయర్ ఇంకా ఏదో చెప్పబోయేంతలో నో. నో. నెక్స్ట్ అన్నాడు జడ్జి లాయర్ మాటను ఖాతరు చెయ్యకుండా! రాజేష్ దగ్గర గొప్పలు చెప్పిన లాయర్ కిషన్ పరువును కట్టల వెనుక దాచుకుని రుసరుసలాడుతూ బయటికి వచ్చాడు.

అప్పటికప్పుడే స్టే ఉత్తర్వులొస్తాయని ఆకాశమంత ఆశతో వున్న రాజేష్ పాతాళం లోతుకు కుమిలిపోయి లాయర్ కాళ్లకు అడ్డం పడ్డాడు. నన్నేంచెయ్యమంటావువ నువ్వే చూశావుగా అన్నాడాయన.

లాయర్ ఇంకా ఏదో చెప్పబో యేంతలో నో. నో. నెక్స్ట్ అన్నాడు జడ్జి లాయర్ మాటను ఖాతరు చెయ్యకుండా! రాజేష్ దగ్గర గొప్పలు చెప్పిన లాయర్ కిషన్ పరువును కట్టల వెనుక దాచుకుని రుసరుసలాడుతూ బయటికి వచ్చాడు. అప్పటికప్పుడే స్టే ఉత్తర్వులొస్తాయని ఆకాశమంత ఆశతో వున్న రాజేష్ పాతాళం లోతుకు కుమిలిపోయి లాయర్ కాళ్లకు అడ్డం పడ్డాడు. నన్నేంచెయ్యమంటావువ నువ్వే చూశావుగా అన్నాడాయన.

ఏం సార్! ఇది అత్యవసరం గాదా! అన్నాడు.

జడ్జిమీద బుసకొడుతున్న లాయర్‌కు రాజేష్ మాటలు నిప్పులో ఉప్పు వేసినట్లై ఆ మాట జడ్జినే అడుగు పో అన్నాడు.

మనకు అత్యవసరమైంది. ఎదుటి వాడికి చాలా మామూలు విషయం. ఏం చేద్దాం?

విషయం అర్థం చేసుకున్న రాజేష్ మిన్నకుండిపోయి తర్వాతేం చేస్తాం సార్! అన్నాడు.

ఏ ముంది వాడి బొంద. రేపు లైన్లో వస్తే తీసుకోక చస్తాడా? . అన్నాడు లాయర్ కిషన్ గర్వంగా నమ్మకంగా.

అయితే రేపైనా వస్తుంది గదాసార్

నాటికి నూరుశాతం  అని ఇంకో హాల్లోకి వెళ్లిపోయాడు లాయర్ హడావిడిగా. డబ్బు తీసుకునేటప్పుడు తీయని మాటలు చెప్పాడు. ఇపుడు పుల్లని మాటలు చెపుతున్నాడు  అనుకున్నాడు రాజేష్. సరే! కడుపొచ్చింతర్వాత కనే తీరాలి గదా ఇంకొక్క రోజే గదా  అనుకుని వుసూరు మంటూ బయటపడ్డాడు.

మరుసటి రోజు అపీల్ చేస్తే వెంటనే జడ్జి  నో. నో. నో స్టే ప్లీజ్. బదిలీలు చెయ్యకూడదని రూలుందా?  అడిగాడు.

యువరానర్. అగెనెస్ట్ టు ది రూల్స్ వితవుట్ కండక్టింగ్ కౌన్సిలింగ్, ఆర్ గివింగ్ నోటీస్.  లాయర్ కిషన్ బలంగానే వాదించబోయాడు.

నో. నో. ఐ విల్ కాల్ ఫార్ ది రికార్డ్స్  అన్నాడు జడ్జి స్థిరంగా ఒక నిర్ణయంతో వున్న వాడిలాగా.

యువరానర్. ఈ బదిలీ నిబంధనలకు వ్యతిరేకంగా... అని లాయర్ తిరిగి వాదించబోతుంటే జడ్జి అందుకుని  నో మిస్టర్. ఆపరేషన్ డజ్ నాట్ సర్వ్ ది పర్పస్. వితవుట్ సీయింగ్ రికార్డ్స్ ఐ కాన్ట్ పాస్ ఎనీ ఆర్డర్స్. ఐ కేమ్ ఫ్రం లాండ్ ఆఫ్ లా  అన్నాడు. ఆ మాటలతో లాయర్ కిషన్ నోరు మూతబడింది. వెనుక బెంచీలో నుండి రాజేష్‌కి నోరు చాటంత వెడల్పైంది.

స్టే అర్డర్స్ ఇప్పించాలని శాయశక్తులా ప్రయత్నిస్తూ వున్న లాయర్ కిషన్‌కు జడ్జీమాట మింగుడు పడకుండా అయింది.

ప్లీజ్ కన్సిడర్ ది కేస్ ఇటీజ్ ఇల్లీగల్ ట్రాన్స్‌ఫర్  అన్నాడు చివరిగా.

అయామ్ సారీ! అయామ్ సారీ! ట్రాన్స్‌ఫర్ ఈజ్ నాట్ ఎ పనిష్మెంట్. మీ వాదన కొనసాగిస్తే అపీల్ కొట్టివేస్తా  అన్నాడు జడ్జి. ఆ మాటలకు కోర్టు హాలంతా నిశ్శబ్దమైపోయింది. మిగతా లాయర్లు అందరూ కిషన్ దిక్కుజూసి జాలిపడ్డారు. జడ్జి జి.పి. దిక్కు జూసి  హౌ మచ్ టైమ్ యు నీడ్  అడిగాడు.

వన్‌మంత్ సార్!  అన్నాడు జి.పి. లాయర్ కిషన్ దిక్కు హేళనగా జూస్తూ, జడ్జి తీరుకు, జి.పి. చూపులకు వళ్లంతా మంట పుట్టింది కిషన్‌కు.

జడ్జి లాయర్ కిషన్ దిక్కు చూశాడు.  త్రీడేస్ చాలు యువరానర్!  అన్నాడు చాలా కోపంగా

నో. నో. టెన్‌డేస్  అన్నాడు జడ్జి.

యువరానర్. ది ట్రాన్స్‌ఫర్ కేసు  టెన్‌డేస్ అనేటప్పటికీ కిషన్‌కు చిర్రెత్తుకొచ్చింది.

అయితే ఏం? కొంపలు మునుగుతాయంటావా?  నిండు కుండలాగా అన్నాడు జడ్జి.

యువరానర్. ఇదే సిటీలో వుండే ఆఫీస్ నుండి రికార్డ్స్ తెప్పించేదానికి  లాయర్ వదలకుండా పట్టుపట్టాడు.


ఒన్స్ టోల్డ్ ఈజ్ ఫైనల్  జడ్జి నిరంకుశంగా ఫైల్ తోసేశాడు.

ఈ వాదనలతో రాజేష్ విసిగి వేసారిపోయి డీలాపడ్డాడు... అసలీ జడ్జి ఎందుకు వెంటనే స్టే ఇవ్వడు? ఏం రోగమొచ్చింది?  అడిగాడు లాయర్‌ను రాజేష్.

అంతకు ముందు మంచివాడుండె. వీడొచ్చినప్పటి నుండి ట్రాన్స్‌ఫర్  అంటే గవర్నమెంట్‌కే ఫేవర్‌గా చేస్తున్నాడు  అన్నాడు లాయర్.

మీరామాట ముందే చెప్పలేదే సార్  అన్నాడు రాజేష్ గబుక్కున.

మీరడగలేదు గదా!  అని అంతలోనే సర్దుకొని  అయినా చూస్తాం! మీ డైరెక్టర్ వర్షన్ ఏముంటాది గాడిద గుడ్డు. ఆ ఫైల్‌లో ఏమి లేకపోతే కొట్టేస్తాడు గదా!  అన్నాడు లాయర్ రాజేష్‌కు ధైర్యం చెప్పినట్లు.



ఇక చేసేదేమీ లేక డైరెక్టర్‌ను జడ్జిని తిట్టుకుంటూ ఇంటికొచ్చాడు రాజేష్.  చూద్దాం! పదిరోజులే గదా!  అని శెలవు పంపించాడు ఆఫీసుకు. వాళ్లది తీసుకోకుండా రిలీవ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు పంపారు.

నేను తీసుకోను  అన్నాడు రాజేష్.

ఫరవాలేదు. కొంపలు మునగవు. మేము నిన్ను రిలీవ్ చేసేశాము  అన్నారు ఆఫీసువాళ్లు.

అదేంటి అంత కర్కశంగా  కొంచెం మెట్టుదిగి రిలీవ్ చెయ్యొద్దని బంగపడ్డాడు.

కోర్టుకుపోయి నావని డైరెక్టర్ గారి మండిపాటు. వెంటనే నువ్వు ఒప్పుకోకపోయినా రిలీవ్ చెయ్యమని ఆదేశాలు  అన్నాడు జిల్లా ఆఫీసర్. ఈ అధికారులంతా తనకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారని అందరినీ కాల్చి పారేయాలన్నంత కోపం వచ్చింది. రాజేష్‌కు. కానీ పిస్టల్ ఎదుటి పక్షం వాళ్ల చేతుల్లో ఉంది. రేపు కోర్టు తీర్పు రానీ, వీళ్ల పని చేపుతూ  అనుకుని మండే గుండెలను అసహాయత అనే నీళ్లతో ఆర్పేశాడు.

పదోరోజు డైరెక్టర్ పంపిన ఫైల్ క్షుణ్ణంగా చదివాడు జడ్జి. ఈ ఫైల్‌లో రాజేష్ బదిలీకి సంబంధించి ఎటువంటి కారణాలు లేవు  అన్నాడు.

ఊపిరి బిగబట్టి వింటున్న రాజేష్‌కు ప్రాణం లేచి వచ్చింది. తన మీద ఏమేమి నేరాలు మోపినా రో  అని బిక్కచచ్చిపోయి వున్న రాజేష్‌కు ఊరట అనిపించింది. జడ్జిమాట.

లాయర్ కిషన్, రాజేష్ దిక్కు జూసి  నేను చెప్పలా ఈ రోజు తేలిపోతుందని  అన్నట్లుగా నవ్వాడు. ఇక బదిలీ ఉత్తర్వులు రద్దైనట్లే అని ఊహల్లో కెళ్లాడు రాజేష్.

మిస్టర్ జి.పి. హైదరాబాద్‌లో వుండే డైరెక్టర్ జిల్లాలో వుండే అధికారి పనితీరును ఎట్లా అసెస్ చేస్తాడు. వెన్ దేర్‌వర్ నో ఎనీ నెగెటివ్ రిపోర్ట్స్ అగెనెస్ట్ హిమ్. హౌ కెన్ ది డైరెక్టర్ ట్రాన్స్‌ఫర్స్ హిమ్ విథౌట్ ఎనీ రీజన్. ఐ విల్ సస్పెండ్ ది ఆర్డర్స్  అంటూ ఫైల్‌లోని కాగితాలు తిప్పి తిప్పి చూస్తున్నాడు. కోర్టు హాలంతా నిశ్శబ్దంగా వుంది. తరువాతి కేసు కోసం గుమస్తా కట్ట విప్పుతున్నాడు. అంతా కేసు అయిపోయినట్లేనని భావించారు.

రాజేష్ గట్టిగా వూపిరి పీల్చుకున్నాడు. లాయర్ మిగతా ఇవ్వాల్సిన ఫీజు చేతిలో పడినట్లే అని భావించారు.  కోర్టు ఆర్డర్స్ డైరెక్టర్ ముఖాన గొట్టి నా తడాఖా చూపించాల  రాజేష్ ఆశపడ్డాడు. కానీ జడ్జి ఫైల్ తిరగేస్తూ తిరగేస్తూ తిరిగి అన్నాడు.

అదేంటి ఏ కారణం లేకుండా ఎమ్.ఎల్.ఏ. చెప్పినాడనో మినిస్టర్ ఫోన్ చేశాడనో అందరినీ బదిలీలు చేస్తూ పోతే ఇక డైరెక్టర్ పదవి ఎందుకు? అని జి.పి.ని నిలదీశాడు. సరియైన కారణాలు ఈ ఫైల్లో లేవు. కౌంటర్ అఫిడవిట్ వేశారా? ఒక్క క్షణంలో తారుమారైంది. ఆర్డర్స్ సస్పెండ్ చేయాలని నిర్ణయించుకొని తిరిగి ఆర్డర్స్‌కు ప్రాణం పోశాడు జడ్జి.

→ తరువాయి 38వ పేజీలో

వెంటనే జి.పి. అందుకుని యువరానర్. వెయ్యలేదు. ఓ నెల గడువిస్తే అన్నాడు వచ్చిన అవకాశాన్ని గట్టిగా పట్టుకుంటూ.

రాజేష్ కేసు చేజారి పోతూవుందే అనుకొని కంగారుపడి లాయర్ దగ్గరికి పరుగెత్తబోయాడు.

జడ్జిమాటతో ఖంగుతిన్న లాయర్ ఆదరబాదరాగా యువరానర్, యువరానర్, ఇది ట్రాన్స్‌ఫర్ కేస్. ఫైల్లో ఏమీ లెనప్పుడు...

ఉండవయ్యా! డైరెక్టర్ ఏం చెబుతాడో విందాం! వన్ వీక్ టైమ్ ఫార్ కౌంటర్ అఫిడవిట్ అన్‌టిల్ దెన్ స్టేటస్‌కో అని తిరిగి అతను రిలీవయ్యాడా? అన్నాడు జడ్జి.

నో యువరానర్ అన్నాడు లాయర్ కిషన్.

ఆల్రెడీ రిలీవ్‌డ్ యువరానర్ అన్నాడు జి.పి. లాయర్ కిషన్ వైపు విజయోత్సాహంతో చూస్తూ.

నో యువరానర్, ఒక ట్రాన్స్‌ఫర్ కేస్ ఇన్ని రోజులు లాయర్ కిషన్ మాటలు గాల్లో వుండగానే లంచ్ బెల్ మోగింది. లాయర్ వాదించబోతూవుంటే నో మిస్టర్ టైం ఈజ్ ఓవర్ అన్నాడు. జడ్జి ప్రవర్తనకు రాజేష్ కుతకుతా ఉడికిపోయాడు. తనకు వ్యతిరేకంగా అందరూ కుట్రపన్నారు అనుకున్నాడు. లేకుంటే ఇదేంది బదిలీకి స్టే ఆర్డర్ ఇవ్వాలంటే ఇన్ని రోజులా? ఇంత తతంగమా?

స్టేటస్ కో మంచిదే గదా! నువ్వు పోయి నీ ఉద్యోగం పాత ప్లేసులో చేసుకో పో అన్నాడు లాయర్ కిషన్. ఎగిరి గంతేశాడు రాజేష్.

అనుమానం వచ్చి అదే విషయం జి.పి.ని అడిగాడు. జి.పి. ఎగాదిగా జూసి నువ్విప్పుడు ఎక్కడున్నావు? అడిగాడు. ఏమి చెప్పాలో పాలుపోక బిక్కమొహం వేశాడు రాజేష్.

నువ్వు ఆల్రెడీ రిలీవ్డ్. కొత్త ప్లేసులో చేరలా. అంటే గాలిలో వున్నావు. అట్లే వుండు త్రిశంకు స్వర్గంలో అని అర్థం అన్నాడు జి.పి. జాలి నటిస్తూ.

రాజేష్‌కు నవనాడులు కుంగిపోయాయి! న్యాయం చెప్పేవాళ్లే లేరా ఈ ప్రపంచంలో? అని అందరినీ చితకబాదాలన్పించింది. తనేం తప్పుచేశాడు? చెయ్యని తప్పుకు శిక్ష ఎందుకు అనుభవించాలి? న్యాయం జరిగి తీరుతుంది. కొంపతీసి డైరెక్టర్ జడ్జికి బంధువో స్నేహితుడో కాదుగదా! ఇన్ని రోజుల నుండి వేయించుకు తింటున్నాడు. పరిపరివిధాల ఆలోచించి ఆలోచించి విసుగుచెందాడు.

వారం రోజుల గడువు ముగిసింది. ఆ రోజు జడ్జి శెలవు. మరుసటి రోదుకు కేసుల వత్తి వల్ల కట్ట బెంచి మీదకు రాలా! తరువాత రోజు ఫుల్‌బెంచి వున్నందువల్ల కేసు విచారణకి రాలా. ఆ మరుసటి రోజు ఎవరో చనిపోతే శెలవు. ఆ తర్వాత శనివారం అధివారం ప్రతి రోజు ఒక నకరం అనుభవించాడు రాజేష్. అట్లా ఇంకో వారం గడిచింది. చివరాఖరికి జడ్జిమెంట్ రోజు రానేవచ్చింది.

జడ్జి కౌంటర్ అఫిటవిట్‌ను ఆసాంతం శ్రద్ధగా చదివాడు. లాయర్ కిషన్ కూడా చదివాడు. ఒక్కసారిగా గట్టిగా ఊపిరిపీల్చి జడ్జి అన్నాడు. బదిలీకి కారణాలు లేనే లేవు. డైరెక్టర్ తన పవర్ అనవసరంగా ఉపయోగించి, ఆఫీసు వారి కాలాన్ని కోర్టు వారి కాలాన్ని వృథా చేశాడు. ఇది ఎంతైనా విచారకరం. అంతకంటే విచారకరం ఇంకోటుంది అని అందరి దిక్కు కలియజూశాడు. క్షణ కాలం కోర్టు హాలంతా నిశ్శబ్దమైపోయింది. మీరు సెక్రటరీ అంటే పై అధికారికి అపీల్ చేశారు? అన్నాడు.

లాయర్ కిషన్, రాజేష్ వైపు చూశాడు. చేశాంసార్ అని సైగతో చెప్పాడు. మామూలుగా కోర్టుకు వెళ్లితే ఏ జడ్జి అయినా ముందు అప్పిలేట్ అథారిటీకి అప్పీల్ చేశారా! అని అడుగుతాడు.

చెయ్యలేదు అంటే ముందుచేసి వాళ్లేమీ యాక్షన్ తీసుకోలేదంటే కోర్టుకు రండి అనడం మామూలే. అందుకే అడ్వాన్స్‌గా సెక్రటరీని కలిసి రెప్రజెంట్ చేశాడు.

చేశాడు సార్ కానీ సెక్రటరీ గారు వులకనూలేదు పలకనూ లేదు అన్నాడు లాయర్ కిషన్. ఆ మాటంటే ఇక తీర్పు చెప్పకతప్పని పరిస్థితి గదా! అనుకున్నాడు.

హ! అయితే డిపార్ట్‌మెంట్‌లో వుండే పెద్ద ఇది న్యాయం ఇది అన్యాయం అని నిర్ణయించకుండా మౌనంగా వుంటే ఇక కోర్టెందుకు జోక్యం చేసుకుంటుంది? లెట్ ద సెక్రటరీ పాస్ ఆర్డర్స్ వెదర్ ది ట్రాన్స్‌ఫర్ ఈజ్ జెనైన్ ఆర్ నాట్ విత్ ఇన్ ఫోర్ వీక్స్ అని లేచాడు జడ్జి.

రాజేష్ పై ప్రాణం పైనే పోయింది. లాయర్ కిషన్ గుర్రుగా జూచి సెక్రటరీకి ఎందుకు అపీల్ చేశావు? అన్నాడు.

చెయ్యకపోతే చెయ్యలేదని తీర్పు ఇవ్వరు గదా!

నిజమే, చెయ్యకపోతే చెయ్యలేదంటారు. చేస్తే ఎందుకు అంటారు?ఈ జడ్జితో వేగలేక చస్తున్నారు లాయర్లంతా. లాయర్ కిషన్ జడ్జిమీద విరుచుకు పడి రాజేష్‌కు బదులు చెప్పకుండా కారెక్కి తుర్రుమన్నాడు.

రాజేష్ మెదడంతా మొద్దుబారిపోయింది. మూడు నెలల నుండి జీతం కూడా రాలేదు. సెక్రటరీ జడ్జి సూచనలు పాటించి తన బదిలీ నిలుపుదల చేస్తాడనే నమ్మకం లేదు. ఈ ఐ.ఏ.యస్.లు అంతా ఒకటేమాట. ఒకరిచ్చిన ఆర్డర్స్‌ను ఇంకొకరు తప్పకుండా నెరవేరుస్తారు. పర్సనల్ గడ్డిమంటే తప్పు, ఇపుడేది దారి? ఇంత జరుగుతుందని తెలిసి వుంటే ఎందుకులే అని అపుడే వరంగల్‌లో చేరివుండేవాడు. తోటి అధికారుల దగ్గర అవమానం. ఛ... తనేం తప్పుచేశాడు? ఆలోచనలతో బుర్రవేడెక్కిపోయింది.

హైదరాబాద్ నుండి బస్సు బయలుదేరి జడ్చర్లలో ఆగింది. భోజనాలకోసం అందరూ దిగారు.

సార్! నమస్కారం! బాగున్నారా! రండీ టీ తాగుదాం అన్నాడు ఓ బక్కపలుచని మనిషి. వయసు అరవై పైబడి వుంటాయి. అతడిని ఆఫీసులో ఏదో పనిమీద వచ్చినపుడు చాలా సార్లు చూశాడు. కానీ పేరు గుర్తుకు రాలా. ఆయనే రెండు కప్పుల్లో టీ పట్టుకువచ్చి, ఒకటి రాజేష్‌కు ఇచ్చి ఇంకోటి తను త్రాగుతున్నాడు.

మీ పేరు గుర్తుకురాలేదే? అన్నాడు రాజేష్ ఆలోచిస్తూ.

నా పేరు గిరి. మీ ఆఫీసుకు ఐదారుసార్లు వచ్చినా, ఆ సుబ్రహ్మణ్యం ఫైలు విషయమై. అప్పుడర్థమైంది రాజేష్‌కి. సుబ్రహ్మణ్యం ఒక అటెండర్. రాజంపేటలో పనిచేస్తాడు. జమ్మల మడుగు బదిలీ కావాలని ఎవరెవరితోనో చెప్పించాడు. పిరియడ్ కాలేదని తనే చెయ్యలా. గిరితో ఆ విషయం మాట్లాడాలంటే సిగ్గేసింది. ఇపుడు టీ ఇచ్చినాడు గదా మరోసారి అడిగితే బదిలీ విషయం చెప్పాల అనుకున్నాడు. టీ తాగుతూ తాగుతూ పిడుగులాంటి వార్త నిష్టూరంగా చెప్పాడు గిరి. ఎంతమంది చెప్పినా వాడి బదిలీ చెయ్యకపోతిరి. పెళ్లాం బిడ్డలొకచోట, వాడొకచోట. తల్లి అనారోగ్యం మెంటల్ టెన్షన్‌తో ఆత్మహత్య చేసుకొని చచ్చినాడు పో. ఒకరకంగా చెప్పాలంటే వాడి చావుకు నువ్వే కారణం. రాజేష్‌కు తల గిర్రున తిరిగింది. న్యాయం కోసం వచ్చే ప్రతివాడి హృదయ స్పందన వినలేని అహంభావం, అధికార దర్పం ఎక్కడో ఊడ్చితన్నినట్లనిపించింది. ●

నా పేరు గిరి. మీ ఆఫీసుకు ఐదారుసార్లు వచ్చినా, ఆ సుబ్రహ్మణ్యం ఫైలు విషయమై. అప్పుడర్థమైంది రాజేష్‌కి. సుబ్రహ్మణ్యం ఒక అటెండర్. రాజంపేటలో పనిచేస్తాడు. జమ్మల మడుగు బదిలీ కావాలని ఎవరెవరితోనో చెప్పించాడు. పిరియడ్ కాలేదని తనే చెయ్యాలా. గిరితో ఆ విషయం మాట్లాడాలంటే సిగ్గేసింది. ఇపుడు టీ ఇచ్చినాడు గదా మరోసారి అడిగితే బదిలీ విషయం చెప్పాల అనుకున్నాడు. టీ తాగుతూ తాగుతూ పిడుగులాంటి వార్త నిష్టూరంగా చెప్పాడు గిరి.